# కర్నూలు । నంద్యాల వార్త

2 జూన్ 2026 మంగళవారం పేజీలు 4


# ఇంటి వద్దకే.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**: జిల్లాలో 2,34,764 మందికి రూ.104.06 కోట్ల పెన్షన్ల పంపిణీ**

**కర్నూలు, జూన్ 01, ప్రభాతవార్త :**

ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూన్ నెలకు జిల్లాలో అర్హులైన 2,34,764 మంది లబ్ధిదారులకు రూ.104.06 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి పెన్షన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సమర్థతను చాటుతోందని పేర్కొన్నారు. సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని దేవనగర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్ నిర్మల, శివశంకర్‌లకు వైకల్య పెన్షన్, ఆదిలక్ష్మి, ఝాన్సీరాణిలకు వితంతు పెన్షన్, వెంకటరమణారెడ్డికి వృద్ధాప్య పెన్షన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు ప్రతి నెలా సకాలంలో అందుతున్నాయా, వాటిని ఏ అవసరాలకు వినియోగిస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగుల సమస్యలపై ఆరా తీసి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నగర పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించిన కలెక్టర్, తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. కేసీ కెనాల్‌లో చెత్త వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్తబుట్టలను వినియోగించాలని కోరారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, తొలి రోజే 100 శాతం పంపిణీ లక్ష్యంగా పనిచేయాలని, ఏవైనా మిగిలిన పెన్షన్లను రెండో రోజుకల్లా పూర్తిగా అందజేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు రెవెన్యూ డివిజనల్ అధికారి సందీప్ కుమార్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ కొంకటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ధగా డీఎస్సీపై..
# విచారణ జరపాలని.. డిమాండ్..!

**: నంద్యాలలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో.. భారీ ర్యాలీ**

**బనగానపల్లె, జూన్ 1 ప్రభాత వార్త:**

ధగా డీఎస్సీ నియామకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నంద్యాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నంద్యాలలోని ఉదయానంద రెసిడెన్సీ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ధగా డీఎస్సీ నియామకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి సైతం డబ్బులు తీసుకుని ఉద్యోగాలు కల్పించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, ఈ అంశంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజాప్రతినిధులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి బండి బ్రహ్మానందరెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## రోడ్డు వేసారా..?
# రంగు పూసారా..!?

- పది రోజులకే తేలిపోయిన దారిద్ర్యం...
- జొన్నగిరి-తుగ్గలి ప్రధాన రహదారి మరమ్మత్తుల్లో భారీ..అవినీతి..?
- లింగాల బ్రిడ్జి వద్ద లేచిన తారు పొరలు
- మలుపుల వద్ద పొంచి ఉన్న మృత్యువు
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంపై పర్యవేక్షణ లేని ఆర్ అండ్ బి

**తుగ్గలి,జూన్ 1,ప్రభాతవార్త:**

అధికారనుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల కాసుల కక్కుర్తి కలిపి ప్రయాణికుల ప్రాణాలను నడిరోడ్డుపై పణంగా పెట్టాయి. బెంగుళూరు–మంత్రాలయం లాంటి అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై జొన్నగిరి నుండి తుగ్గలి వరకు ఇటీవల చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులు కాంట్రాక్టం లాభాల వేటకు..అధికారుల మామూళ్ళ ఇష్ట రాజ్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ ఖజానా నుండి లక్షల రూపాయలు గుల్ల చేసి వేసిన ఈ ప్యాచ్ వర్క్ పనులు పట్టుమని పది...

# రోహిణిలో వర్షాలు.. రైతు సాగుకు కష్టాలు..!

- ఎండలు ఉండాల్సిన సమయంలో అకాల వానలు..
- సాగులో తెగుళ్లు పెరిగే అవకాశం ఉంటుందంటున్న శాస్త్రవేత్తలు

**రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయని పెద్దల నానుడి..ఎండ వేడిమి రోహిణి కార్తెలో అధికంగా ఉంటుందని.. అయితే రోహిణీ కార్తెలో అకాల వర్షాలు వస్తుండడంతో రైతులు కాస్తా ఆందోళన చెందుతున్నారు..**

**కోసిగి, జూన్ 1, ప్రభాతవార్త :**

మే నెల 25వ తేది నుండి ప్రారంభమైన రోహిణి కార్తె జూన్ నెల 8వ తేది వరకు కొనసాగుతోంది.. ముఖ్యంగా సూర్యుడు రోహిణి నక్షత్రంలో సంచరించే ఈకాలాన్ని గ్రామీణ ప్రాంతాల్లో రోహిణి కార్తెగా పిలుస్తారు.. సాధారణంగా ఈ సమయంలో భానుడు భగ్గుమంటూ ఎండలు తీవ్ర తీవ్ర స్థాయిలో ఉంటాయి.. రోహిణి ఎండకు రోళ్లు పగులుతాయి అనే సామెత కూడా ఈ కార్తె తీవ్రతను తెలియజేస్తుంది.. అయితేఈ ఏడాది జిల్లాలో పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి.. రోహిణి కార్తెలోనే పలుచోట్ల అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది..

సాధారణంగా రోహిణి కాలంలో భూమి తీవ్రంగా వేడెక్కడం వల్ల నేలలో ఉండే హానికరమైన క్రిములు, చీడ,పీడ పురుగుల గుడ్లు నశిస్తాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.. అయితే ఈ సారి వర్షాలు కురవడం వల్ల భూమి పూర్తిస్థాయిలో వేడెక్కక పోవడంతో పురుగులు, తెగుళ్లు అధికమయ్యే అవకాశాముందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.. ముఖ్యంగా సాగు ప్రారంభదశలో పంటలపై దీని ప్రభావం కనిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు..ఇక పోతే అధిక తేమ కారణంగా నేలలో ఫంగస్ వ్యాప్తి కూడా పెరిగే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు.. సాధారణంగా రోహిణి కార్తె తరువాత వచ్చే మృగశిర కార్తెలో వర్షాలు ప్రారంభమై, ఆ తర్వాత ఆరుద్ర కార్తెలో విస్తారంగా కురుస్తాయని రెతుల నమ్మకం..మృగశిరకు వాన పడితే ముంగిళ్లు నిండుతాయి అనే నానుడి రైతుల ఆశలను ప్రతిబింబిస్తుంది.. అందుకే రోహిణిలో ఎండలు ఎక్కువగా ఉండటం, మృగశిరలో సమృద్ధిగా వర్షాలు కురవడం వ్యవసాయానికి అనుకూలంగా భావిస్తారు..అయితే ఈ ఏడాది రోహిణి కార్తెలోనే వర్షాలు పడుతుండటం...



# ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోకి వెళ్లాలి

**- అధికారులకు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం**



**కర్నూలు మున్సిపల్, జూన్ 1, ప్రభాతవార్త:**

ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటు వివిధ రూపాల్లో వచ్చే ఆర్జీల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిష్కరించాలని కిందిస్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం సరికాదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల ప్రజల నుండి 16 ఆర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ అండ్ ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఇంచార్జి సిటిప్లానర్ వెంకటరమణ, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీడ్కో అధికారి పెంచలయ్య తదిరులు పాల్గొన్నారు.

# వైసిపి డ్రామాలను.. ప్రజలు నమ్మరు

**నంద్యాల ఘటన వెనుక వైసిపి ముందస్తు వ్యూహం.. ఆ నెపం ప్రభుత్వంపై నెట్టడమే వారి కుట్ర : మంత్రి ఫరూక్**

**నంద్యాల జూన్ 01 ప్రభాతవార్త ప్రతినిధి :**

నిన్న జరిగిన దుర్ఘటన పూర్తిగా ముందస్తు ప్రణాళికాబద్ధంగా జరిగిన కుట్ర అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ కావాలనే ఒక పద్ధతి ప్రకారం డ్రామాలాడి, ఆ నెపాన్ని ప్రభుత్వం మీద, తమ పార్టీ మీద నెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అభిమానులు, కార్యకర్తలు లేరా? అందరూ వీడియోలు తీసి పంపుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనతో మంత్రి ఫరూక్ కు కానీ, తెలుగుదేశం పార్టీకి కానీ, టీడీపీ పార్టీ సభ్యులకి గాని, టిడిపి నాయకులకు గాని ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ తరహా పనులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ మోహన్ రెడ్డి కి ఇలాంటి డ్రామాలు ఆడటం మొదటి నుంచి అలవాటేనని గతంలో కోడికత్తి ఉదంతం, అలాగే ఎన్నికల ముందు తలకు దెబ్బలు తగిలించుకుని తెల్లవారేసరికి బ్యాండేజి స్టిక్కర్ పక్క మార్చడం వంటివి ప్రజలందరూ చూశారన్నారు . ఇప్పుడు కూడా తలలు పగలగొట్టుకుని మాపై నిందలు వేయడం వారి నైజానికి నిదర్శనం అన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన సొంత చెల్లెళ్లకు ఆస్తి ఇవ్వకుండా రోడ్డున పడేశారని . షర్మిల ఆస్తి పంపకాల కోసం పోరాటం చేస్తోంది నిజం కాదా? అని ప్రశ్నించారు. 20022003 ప్రాంతంలో రాజశేఖర్ రెడ్డి కి హైదరాబాద్ లో ఉన్న ఆస్తి తప్ప మరేమీ లేదని . ఆ విషయాన్ని స్వయంగా ఆయనే నాతో చెప్పారని అన్నారు . అప్పట్లో ఆ ఫైల్ నా వద్దకు వచ్చినప్పుడు, కోర్టుల పరిధిలో ఉన్నా కూడా మానవతా దృక్పథంతో క్యాబినెట్ లో ఆమోదించి వారికి సహాయం చేశాం అని గుర్తుచేశారు . సొంత తండ్రి సంపాదనను చెల్లెళ్లకు కూడా పంచకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తి, ఈరోజు ఇతరులపై బురదజల్లడం హాస్యాస్పదమన్నారు. తాము ఎల్లప్పుడూ నంద్యాల ప్రాంతంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడటానికి కృషి చేస్తున్నామని, శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. బయటి నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తూ ప్రశాంతతను భంగపరిచే పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు



## పర్యావరణ పరిరక్షణకు
# మొక్కల పెంపకమే మార్గం

**: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**బనగానపల్లె, జూన్ 1 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే ప్రధాన మార్గమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని బైపాస్ రోడ్డులో బత్తులూరుపాడు సమీపంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నంద్యాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో మంత్రి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రూపొందించిన జ్యూట్ బ్యాగులను పరిశీలించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల పెంపక కార్యక్రమాన్ని చేపట్టిన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నంద్యాల విభాగం అధికారులను అభినందించారు. ప్రజలంతా మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్క నాటితే అది మహావృక్షంగా ఎదిగి రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపుతుందని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ పనుల సమయంలో చెట్ల తొలగింపు అనివార్యమయ్యే పరిస్థితులు ఉంటాయని, అందుకే బనగానపల్లె బైపాస్‌కు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని చేపట్టినట్లు చెప్పారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనం పెరిగి వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుందని, కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి ఏడాది పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల పెంపకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నంద్యాల విభాగం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బెడదల మహేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువత మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

**: అదుపుతప్పి బైక్ బోల్తా ఒకరు మృతి,**
**: మరొకరికి గాయాలు..**

**వెల్దుర్తి, జూన్ 1,ప్రభాతవార్త:**

వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారి ఈద్గా సమీపంలో డోన్ నుంచి వెల్దుర్తి వైపు వస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన మధు, రాజేష్ లు పని నిమిత్తం డోన్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో వారు నడుపుతున్న బైక్ అదుపుతప్పి బోల్తాపడడంతో తీవ్రగాయాల పాలయ్యారు. వీరిలో మధు (25)వెల్దుర్తి సిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మధుమిత్రుడు రాజేష్ ను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై ఎం నరేష్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అందరితో మంచిగా మెలిగే మధు ఇలా అకాల మరణం చెందడంతో 15వ వార్డులో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఆళ్లగడ్డ గ్రీవెన్స్‌లపై.. ప్రత్యేక దృష్టి..!

**: పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి శ్రద్ధ తీసుకోండి**
**: పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులు 324..**

**నంద్యాల, జూన్ 01 ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజల నుండి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, జాప్యానికి తావులేకుండా తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రామునాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన మూడు విడతల ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాల్లో మొత్తం 1,508 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిలో 458 ఫిర్యాదులను పరిష్కరించగా, వెయ్యికి పైగా వినతులు ఇంకా పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలల సమీపంలో రహదారి భద్రతకు సంబంధించి అందిన రెండు ఫిర్యాదులపై స్పందిస్తూ, ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ బి శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వాటిని నిర్మించాలని సూచించారు. డ్రైనేజీ సమస్యకు సంబంధించిన ఫిర్యాదుపై ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి పంపించిన నేపథ్యంలో, సంబంధిత పత్రాలను జతచేసి సమగ్ర ఎండార్స్‌మెంట్ జారీ చేయాలని ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల విషయంలో పిటిషనర్లను ప్రత్యక్షంగా పిలిపించి, చేపట్టిన చర్యల వివరాలను ఎండార్స్‌మెంట్‌లు, ఫొటోగ్రాఫ్‌లతో సహా అందించాలని సూచించారు. సంబంధిత ఏఈలు పిటిషనర్లను సమన్వయం చేసి తీసుకురావాలని, మంగళవారం సాయంత్రం లోపు అన్ని ఎండార్స్‌మెంట్‌లు సిద్ధంగా ఉంచాలని 36 శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖపై ప్రత్యేక దృష్టిఇతర శాఖలతో పోలిస్తే రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ పరిధిలో 387, సర్వే శాఖ పరిధిలో 150 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎండార్స్‌మెంట్‌లను రెండు రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డలో అందిస్తున్న ఎండార్స్‌మెంట్‌ల వివరాలను గూగుల్ స్ప్రెడ్‌షీట్ ద్వారా నమోదు చేసి, ఎంతమందికి సేవలు అందించామనే అంశంపై స్పష్టత ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో హెచ్ఓడీలు స్వయంగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రీఓపెన్ అయిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి గడువు పొడిగించే వెసులుబాటును పూర్తిగా తొలగించినట్లు స్పష్టం చేశారు. నిర్దేశిత కాలపరిమితిలోనే సమస్యలను తప్పని సరిగా పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు.



# స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదాం -ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆస్పరి,జూన్ 1,ప్రభాతవార్త:**

రాబోవు స్తానిక సంస్త ఎన్నికల్లో సత్తా చాటుదామని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం వైసిపి మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు. సూపర్ సిక్స పథకాలను అమలు చేయకుండా ప్రజలతో అబద్ధాలు చెబుతు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. వేరే రాష్ట్రాల్లో ఓటర్లను తొలగించి మొన్న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారని మన రాష్ట్రంలో కూడా రాబోయే ఎన్నికల్లో ఇలాగా ప్రజలను మభ్యపెట్టి ఓటర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. జూన్ 14 నుండి జూలై- 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి జూలై 21న ముసాయిదాజాబితా విడుదల చేస్తారని అనంతరం అభ్యంతరాల స్వీకరణ పరిశీలన పూర్తిచేసి సెప్టెంబరు 22న తుది జాబితా విడుదల అవుతుందని సెప్టెంబరు వరకు జరిగే ఈ ప్రక్రియ కీలకమని పార్టీ తరుపున నియమించిన కమిటీలు పూర్తి అప్రమత్తతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఒక్కసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం కష్టమవుతుంని, ప్రతి ఓటరు ఇన్యూమరేషన్ ఫారం తప్పని సరిగా సమర్పించాలన్నారు. సెప్టెంబరు వరకు జరిగే ఈ ప్రక్రియలో పార్టీ సీనియర్ కార్యకర్తలు నిరతరం పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ సొసైటి చైర్మన్ గోవర్ధన్, మాజీ మండల కన్వీన్ రామాంజనేయులు, వైకాపా ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, దత్తాత్రేయరెడ్డి, కేశవరెడ్డి, శివానంద, లక్ష్మినారాయణ, మసాలా ప్రకాష్, సుంకన్న, కేశవరెడ్డి, ప్రకాష్ యాదవ్, చిన్నాయప్ప నాయుడు, ఖన్నా, పురుషోత్తం రెడ్డి, బిటెక్ బద్రి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తమ కుమారుడి అవయవాలు.. దానం చేసిన తల్లిదండ్రులు

**నందికొట్కూరు,జూన్ 1,ప్రభాతవార్త:**

ఒక వైపు చేతికి వచ్చిన కుమారుడు మృత్యువాతపడిన దుంఖం మరో వైపు మరి కొందరికి ఉపయోగాపడాలనే తపనతో తమ కన్నబిడ్డ అవయవాలు దానం చేసిన తల్లిదండ్రుల ఔదార్యం. నందికొట్కూరు పట్టణం సాయిబాబ పేటకు చెందిన విద్యపోగుల చంద్రపాల్, సుమాల లలితమ్మ దంపతుల కుమారుడు విద్యపోగుల లికీ ప్రభాస్‌పాల్ ఏఐటికె కడపలో కంప్యూటర్ సైన్స్‌లో బిటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. గత నెల 26 న ఉద్యోగాన్వేషణలో వెళ్ళి చిత్తూరు జిల్లా బొమ్మ సముద్రం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో (బైక్) తలకు తీవ్రమైన గాయాల కావడంతో బ్రెయిన్ డెడ్ కావడంతో వేలూరు సిఎంసి లో చేర్చారు. చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతుని తండ్రి విద్యాపోగుల చంద్రపాల్ మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో, తల్లి సుమాల లలిత పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలో ఇద్దరు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. తమ కుమారుడు తమతో లేక పోయినా కుమారుని అవయవాలు దానం చేయడం ద్వారా పది మంది జీవితాలలో వెలుగు నింపి అనేక మందికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచారు.



# డీఎస్సీ నియామకాల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి..

**: కాటసాని శివ నరసింహారెడ్డి..**

**కర్నూలు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటసాని శివ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీ, బుట్టా ప్రతుల్‌తో కలిసి సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ హసీనాబీ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలో అర్హత సాధించి అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ చివరి దశలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యాక ఉద్యోగం వచ్చినట్లు సమాచారం అందినా, అనంతరం ఎలాంటి కారణం చెప్పకుండా నియామక పత్రం ఇవ్వలేదని తెలిపారు. తనలాంటి మరెందరో అభ్యర్థులు అన్యాయానికి గురై ఉండవచ్చని పేర్కొంటూ నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ, లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మెరిట్ జాబితాల వెల్లడిలో పారదర్శకత లేకపోవడం, ఎంపిక ప్రక్రియపై సందేహాలు నెలకొనడం, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు యువతలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ఒక్కో ఉద్యోగానికి 15 లక్షలు విక్రయించారని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సీబీఐ లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని అర్హులైన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్సీ నియామకాలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. "డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి", "డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి", "నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు", "అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి, జిల్లా కార్యదర్శి



మధు, ఎమ్మిగనూరు యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహ్మద్, కోడుమూరు యువజన విభాగ అధ్యక్షుడు ఎం.కే. వెంకటేష్, పాణ్యం యువజన విభాగ అధ్యక్షుడు దుర్గ, పత్తికొండ యువజన విభాగ అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, పాణ్యం పబ్లిసిటీ విభాగ అధ్యక్షుడు సాయి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షుడు బనవాసి బసిరెడ్డి పాల్గొన్నారు. డీఎస్సీ నియామకాలలో జరిగిన ప్రతి అవకతవక వెలుగులోకి వచ్చి బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు స్పష్టం చేశారు.

# రోడ్డు వేసారా..? రంగు పూసారా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** రోజులు కూడా తిరక్కుండానే తారు పొరలు లేచిపోయి రోడ్డు మళ్ళీ అందవికారంగా మారింది. **లింగాల బ్రిడ్జి శాపం..పూడ్చింది గోతినా లేక నిధులనా..?** గతంలో లింగాల బ్రిడ్జి వద్ద ఏర్పడిన భారీ గోతి వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి పలువురు వాహనదారులు అసుపత్రుల పాలయ్యారు. ప్రజా నిరసనలతో దిగొచ్చిన అధికారులు ఇటీవలే ఈ గోతిని పూడ్చేందుకు మరమ్మత్తులు చేపట్టారు. అయితే కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కేవలం మట్టి నాసిరకం మెటల్ ముక్కలు వేసి దానిపై నామమాత్రంగా తారు లేయర్ వేశారు. రద్దీ ఉండే భారీ వాహనాల ఒత్తిడికి ఆ లేయర్ పది రోజులకే పూర్తిగా దెబ్బతిని గతంలో కంటే ప్రమాదకరమైన భారీ గోతి ఏర్పడింది. ఇక్కడ ప్రయాణించాలంటేనే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది. **సబ్ స్టేషన వద్ద మృత్యుపాశాలు:** జొన్నగిరి విద్యుత్ సబ్ స్టేషన్ దాటిన తరువాత వైస్ సర్పంచ్ తల్లా నెల్లూరప్ప పొలం వద్ద ఉన్న ప్రమాకరమైన మలుపు (బ్లైండ్ టర్నింగ్)వద్ద రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. సాధారణంగానే మలుపుల వద్ద రోడ్డు గ్రిప్(పట్టు) ఎక్కువగా ఉండాలి. కాని ఇక్కడ వేసిన నాసిరకం తారు పూర్తిగా కరిగిపోయి కంకర తేలింది. రాత్రి వేళల్లో ఈ మలుపు తిరిగే ద్విచక్ర వాహనదారులు కంకరపై బైకులు జారి కిందపడుతున్నారు. ఈ మలుపు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని భాధితులు తెలిపారు. **అధికారుల పర్యవేక్షణ శూన్యం... ఎవరి వాటాలు వారివేనా...? :** రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్న సమయంలో సంభందిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి నాణ్యతను పరిశీలించాల్సి ఉంటుంది. కానీ జొన్నగిరి-తుగ్గలి పనుల విషయంలో అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్లు తమకు తోచిన విధంగా తారు పరిమాణాన్ని భారీగా తగ్గించి పనులు ముగించేసినా అధికారులు బిల్లులు క్లియర్ చేయడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్ళు పంపిణీ జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. **ఇది మరమ్మత్తు కాదు...ప్రజల కళ్ళలో మట్టి కొట్టడం :** బెంగుళూరు...మంత్రాలయం వెళ్లే ఆర్టీసీ బస్సులు భారీ లారీలు ఈ గోతుల్లో పడి ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రజాధనాన్ని దోచుకొని నాసిరకం పనులను చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. యుద్ధప్రాతిపదికన లింగాల బ్రిడ్జి మరియు సబ్ స్టేషన్ మలుపు వద్ద శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## హాస్టల్స్ లో దోమల మందు పిచికారి

**పత్తికొండ, జూన్ 1, ప్రభాతవార్త:** జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు దోమల నివారణ లో భాగంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు అధ్యర్యములో హాస్టల్స్ నందు తిదిలీ 5 దోమల మందు పిచికారీ చేస్తున్నట్లు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా చర్యలు చేపడుతున్నట్లు అందులో భాగంగా కేజీబీవీ, గుకుకుల పాఠశాలల యందు దోమల మందు పిచికారీ చేయడమైనది. హాస్టల్స్ నందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలనీ హాస్టల్ సిబ్బంది కి తెలియజేయడమైనది. నందు ఆరోగ్య విస్తరణ అధికారి సాయిబాబా, మలేరియా హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆరోగ్య కార్యకర్త చాముండేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయాలి..



**పత్తికొండ, జూన్ 1, ప్రభాతవార్త:** .రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి రామచంద్రయ్య ప్రధానంగా హంద్రీనీవా రిజర్వాయర్ క్రింద ఉన్న పంట కాలువలు పూర్తిచేయకపోవడంతో కళ్ళెదుట్టే నీళ్ల పారిన పంటపొలాలకు సాగునీరు ఇవ్వలేదని ఇది పూర్తిగా పాలకుల నిర్లక్ష్యమని వారు ఆవేదన చెందారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి ఆంధ్రప్రదేశ్ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ఎం కారన్న రైతు సంఘం మండల అధ్యక్షులు పెద్దమని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కొత్తపల్లి గిడ్డయ్య జోలపురం కాశి సిపిఐ ప్రజాసంఘాల నాయకులు నెట్టికంటయ్య ఎం.కే సుంకన్న ఎంకే రవి హనుమంతు వీరేష్ నరసింహులు ఉరుకుంద శంకర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహం ధ్వంసం ఘటనను ఖండించిన మురహరి రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్,జూన్ 1,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కె.ఆర్. మురహరి రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్ విగ్రహంపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన, ఖండించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ ఘటన ద్వారా కోట్లాది మంది వైఎస్సార్ అభిమానుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా నాయకుల విగ్రహాలపై దాడులు చేయడం సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించారు. డాక్టర్ వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. విగ్రహాలను ధ్వంసం చేయవచ్చేమో గానీ, ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్సార్ స్థానాన్ని ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. ఈ ఘటనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని పేర్కొన్నారు.

## ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలి..

**ఎమ్మిగనూరు రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి అంతరం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ ,రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు ,రైతు సంఘం తాలూకా అధ్యక్షులు మాలిక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందును కూటమి ప్రభుత్వం రైతులకు కౌలు రైతులకు ముందస్తుగానే మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన ఎరువులు రైతులకు సకాలంలో 90 శాతం సబ్సిడికే అందజేయాలని. బ్యాంకులు పంట రుణాలు,అన్ని రకాల పంటల విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు గ్రామ సచివాలయాలలో అందుబాటులో ఉంచాలినీ, అలాగె పెరిగిన ఎరువుల ధరలు తగ్గించి ,ఫర్టిలైజర్ షాపుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టాలి నాణ్యతలేని విత్తనాలు నాసిరకం విత్తనాలు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్న షాపుల మీద యాజమాన్యం మీద చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు రాజీవ్ శ్రీరాములు సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ తిమ్మ గురుదు విజయేంద్ర కాజా ఇస్మాయిల్ మల్లికార్జున గౌడ్ ఉరుకుంద గౌడ్ ఎర్రి స్వామి నాగరాజు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన సర్వేర్ భాస్కర్‌కు ఘనసన్మానం



**పాములపాడు, జూన్ 1, ప్రభాతవార్త:** పాములపాడు మండల సర్వేర్ భాస్కర్ మే 31న పదవి విరమణ పొందారు. భాస్కర్‌కు వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు తహశీల్దార్ సుభద్రమ్మ, బండిఆత్మకూరు తహశీల్దార్ పద్మావతి, సర్వేర్ల డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఉపేంద్ర, డిప్యూటి తహశీల్దార్లు పటాన్ బాబు, సుప్రియ, మండల సర్వేర్ కరిముల్లా, ఆర్ఐ ఖాజాబిలు హాజరయి భాస్కర్ ఆయన సతీమణి భాగ్యమ్మలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా భాస్కర్ 31 సంవత్సరాలుగా సర్వేరుగా సేవలు అందించారని ఆయన ప్రస్థానం ఓర్వకల్లు మండలం మొదలుకొని 11 మండలాల్లో విధులు నిర్వహించి పాములపాడులో పదవివిరమణ పొందారన్నారు. భాస్కర్ విధుల పట్ల అంకితభావంతో పనిచేసేవారని ముఖ్యంగా రైతుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించేవిధంగా రైతులను ఒప్పించి రైతుల సమస్యలను పరిష్కరించేవారన్నారు. మారుతున్న టెక్నాలజీ ప్రకారం ఆయన కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి రెవిన్యూ అఫీసులో అందరితో కో ఆర్డినేషన్‌గా ప్రేమపూర్వకంగా విధులు నిర్వహించేవారన్నారు. ఆయన రెవిన్యూశాఖకు ఎన్నోసేవలు చేశారన్నారు. ఆయన శేషజీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. సర్వేర్ భాస్కర్ మాట్లాడుతూ రెవిన్యూ డిపార్టుమెంట్‌లో 31 సంవత్సరాలుగా నేను పనిచేసిన కాలంలో ఎంతో మంది రైతులతో వారి సమస్యల పట్ల పనిచేశానని అదేవిధంగా పాములపాడు రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్, డీటి, ఆర్ఐ, సర్వేర్లు నాకేంతో సహకారం అందించారని ఒకానోక సమయంలో ఆరోగ్యం బాగలేని సమయంలో వారందరు నాకు సహకారం అందించి వారి సహకారంతోనే విధులు నిర్వహించడం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు, భాస్కర్ కుటుంబ సభ్యులు, ఏపీవో విమలమ్మ పాల్గొన్నారు.

## గొడ్డలి పార్టీ డీఎస్సీ గురించి మాట్లాడడం విడ్డూరం..



**గడివేముల, జూన్ 01, ప్రభాతవార్త;** గొడ్డలి పార్టీ నాయకులు ఈఎస్సీ గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని, డీఎస్సీ విధానం ఎంపికపై రక్త చరిత్ర ఉన్న వారికి ఎలా తెలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారంనాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదో అలజడులు కల్పించేందుకు వైసీపీకి చెందిన గొడ్డలి పార్టీ నాయకులు ప్రయత్నంచేస్తుందన్నారు. వైసీపీ గొడ్డలి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ 16,347 టీచర్ల ఉద్యోగాల నియామకం చేపట్టిందన్నారు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ గొడ్డలి పార్టీ వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి డీఎస్సీపై అవగాహన లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 150 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో టీచర్లను బ్రాందీ షాపుల వద్ద కాపలా ఉంచారని విమర్శించారు. ఐదు సంవత్సరాల పాలనలో విద్యావంతులు మరియు నిరుద్యోగులను డీఎస్సీ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో సుభిక్షంగా సంతోషంగా ఉండడం చూడలేని వైసీపీ అరాచక శక్తులు మీడియా ముందుకొచ్చి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో 16,347 మంది నిరుద్యోగులు డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి కుటుంబాల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని జీర్ణించుకోలేని గొడ్డలి పార్టీ వైసీపీ నాయకులు మంత్రి నారా లోకేష్‌పై లేనిపోని నిందలు వేయడం తగదన్నారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. వైసీపీ పార్టీని ఓటుతో ఓడించినా బుద్ధి రాలేదన్నారు. నంద్యాల శ్రీనివాస్ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని వైసీపీ నాయకుడే పగలగొడితే కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం వారి నైజానికే నిదర్శనమన్నారు.

## విద్యుత్ వైర్ల దొంగలు అరెస్టు



**హొళగుంద, జూన్ 01, ప్రభాతవార్త;** మండలంలోని నెరణికి గ్రామ శివారులో ఇద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం అర్థరాత్రి విద్యుత్ వైర్లు చోరీ చేసిన దొంగలను ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల తెలిపారు. సోమవారం నిందితులు వివరాలను వెల్లడించారు. నిందితుల నుంచి ఒక లక్షల ఐదు వేలరూపాయలు విలువ చేసే 1500 మీటర్ల వైర్లు దొంగతనానికి ఉపయోగించిన ఆటోతో పాటు ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ కఠిన చర్యలు

**నంద్యాల, క్రైమ్, జూన్ 1,ప్రభాతవార్త :** మైనరుడ్రైవింగ్ ను నియంత్రించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు నంద్యాల జిల్లా పోలీసుశాఖ విస్తృత చర్యలు చేపట్టిందని జిల్లా యస్పి సునీల్ షేరాన్ చెప్పారు. సోమవారము అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు కళాశాలలు ప్రదాన కూడళ్లలోవిద్యార్థులు యువతకు మైనరు డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు చట్టపరమైన పరిమాణాలపై అవగాహణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అయినప్పటికి నిబందనలు ఉల్లఘించిన వారిపై కఠిన చకర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2026 జనవరి నుండి మే 31వ రకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లు విజిబుల్ పోలిసింగ్ సాదారణ తనికీల్లో 312 మంది మైనరు డ్రైవర్లను గుర్తించినట్లు చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడము చట్టరీత్యే నేరమని ఇది వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందిన వివరించారు. మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితుల్లో నూ ప్రోత్సహించరదని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిఇ వారి భవిషత్తును ప్రమాదాములో పడేయవద్దు నిబందనలు ఉల్లఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు. నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ ముక్యంగా తల్లిదండ్రులు పోలీసు శాఖకు సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజులోమైనర్ డ్రైవింగ్‌పై తనికీలు మరింత తీవ్రతరము చేస్తామని ఎస్పి హెచ్చరించారు.

## చట్టం పరిదిలో సమస్యలను తక్షణమే పరిస్కరిస్తాం



**నంద్యాల, క్రైమ్,జూన్ 1,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్పి అదేశాలమేరకు ఎయస్పి యుగందర్‌బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 101 పిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి తమ సమస్యలను తెలియ చేయడం కొరకు విచ్చేసిన పిర్యాదులతో అదనపు యస్‌సి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిదిలో పరిస్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. చట్ట పరిదిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిస్కరించాలని మరియు నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిస్కరించి పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యం వహించ,రాదని సంబందిత అదికారులను అదేశించారు.

## కూలీలను జాగ్రత్తగా చూసుకుంటు క్షేత్రస్థాయిలో పనులు చేపట్టండి



**కోవెలకుంట్ల, జూన్ 1,ప్రభాతవార్త :** ఉపాది కూలీలను జాగ్రత్త చూసుకుంటు క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ఉపాది సిబ్బందిని అదేశించారు. సోమవారము నియోజక వర్గంలోని ముదిగేడు గ్రామలో పింఛనుల పంపిణీ కార్యక్రమము ముగించుకుని తిరిగి నియోజక వర్గ కేంద్రమైన బనగానపల్లెకు వెళ్లుతుండా కోవెలకుంట్ల ముదిగేడు గ్రామాల మద్య పనుల చేస్తున్న ఉపాది కూలీల వద్ద కాన్యాయ్ అపి యస్‌ఆర్‌బిసి కాలువలోకి స్వయంగా దిగి వారితో ముచ్చటించారు. అక్కడ కూలీలతో మమేకమై వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకుఎంత కలూఈలు పడుతుంది. ఎంత మంది వస్తున్నారు. సిబ్బంది మీకు ఏర్పాట్లు చేసి సౌకర్యాలను సమకూర్చుతున్నారా అంటు వారిని కుశల ప్రశ్నలు అడిగారు. అనంతరము అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ఉపాదికూలీలు, శ్రామికులకు తగినజాగ్రత్తలు తీసుకుంటునే క్షేత్ర స్థాయిలో పనులు చేపట్టాలని అదేశించారు. పంట కాలువ పూడికతీతలో బాగంగా తీస్తున్న మట్టిని కాలువకు దూరంగా వేయాలని అదికారులకు కూలీలకు సూచించారు. లేకుండా అ మట్టి తిరగి కాలువలోకి చేరి పూడికతీత పనుల ప్రయోజనము తగ్గిపోతుందని కూలీలకు వివరించారు. ఉపాది హామీ పథకము కింద పని చేస్తున్న శ్రామికులతో మాట్లాడి ఫీల్డు అసిస్టెంట్ నుంచి ఏవైనా ఇబ్బందులు ఎదురువుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి



**డోన్, జూన్ 1, ప్రభాతవార్త :** కల్తీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగానాయుడు డిమాండ్ చేశారు సోమవారం ఆర్డీవో నరసింహులకు వినతి పత్రం అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఎరువులు పంట రుణాలు తక్షణమే మంజూరు చేయాలని కోరారు కొత్త పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఖరీఫ్ సీజన్లో ప్రారంభమైంది ప్రభుత్వం సబ్సిడీతో ముందస్తుగానే రైతులకు కౌలు రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు 90 శాతం సబ్సిడీ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నాణ్యతలేని విత్తనాలు ఎరువులు పురుగుమందులు లను అరికట్టాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయ భూముల్లో ఉన్న రైతులందరికీ సాగునీరు అందించాలని కోరారు హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరు నింపాలన్నారు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు అకౌంట్లో జమ చేయాలని ఖరీఫ్ సీజన్ కు రైతులు ఇబ్బంది పడకుండా పనిముట్లు సబ్సిడీ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాం. మండల కార్యదర్శి నారాయణ పట్టణ కార్యదర్శి మూటరాముడు జిల్లా సభ్యులు తొలి శేఖర్ మండల సహాయ కార్యదర్శి రైతు సంఘం నాయకులు వరదరాజులు వెంకటేష్ పాపారాయుడు దస్తగిరి నాగరాజు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలను అరికట్టాలి..



**ఆదోని విద్య, జూన్ 1, ప్రభాతవార్త :** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సకాలంలో ఎరువులు సరఫరాను చేయాలని కరువు ప్రాంత రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలను అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది సకాలంలో గ్రామ సచివాలయాలు ఆర్ బి కె సెంటర్ల ద్వారా ఎరువులను రైతులకు అందించాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి బ్యాంకుల ద్వారా రైతులకు అప్పులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కే లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని రైతులకు బ్యాంకు ద్వారా ఇచ్చిన రుణాలను మారిటోరియం విధించి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు బసాపురం గోపాల్ ఎమ్మార్వో కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ ధర్నా కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్. పట్టణ కార్యదర్శి రమేష్ ఏ వ ఏఐవైఎఫ్ నాయకులు అజిత్ గౌడ్ దళిత హక్కుల పోరాట సమితి పట్టణ కార్యదర్శి రమేష్ వివిధ గ్రామాల రైతులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

## పట్టాదారులకు వెంటనే స్థలాలు చూపించాలి..



**కర్నూలు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త :** దిన్నె దేవరపాడు గ్రామంలోని 2013లో మంజూరైన ఇంటి స్థల పట్టాదారులకు వెంటనే స్థలాలు చూపించి, హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కలెక్టరేట్ గేటు వద్ద కోడుమూరు కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరత్నం మాదిగ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత, మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ, 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 300 మంది నిరుపేదలకు ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు వారికి స్థలాలు చూపించలేదని అన్నారు. దీంతో లబ్ధిదారులు అద్దె ఇళ్లలో, గుడిసెల్లో జీవనం సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్థలాల సరిహద్దులు నిర్ణయించి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి..



**బనగానపల్లె, జూన్ 1, ప్రభాతవార్త:** నేటి సమాజంలో బాలికలు విద్య, కళలు, క్రీడలు సహా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందంజలో నిలుస్తున్నారని పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని బిజివేముల ప్రవల్లిక 591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవడంతో పాటు నంద్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రవల్లికను బీసీ రాజారెడ్డి శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. అలాగే పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని అల్లూరి చంద్రిక ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని అద్భుతంగా చిత్రించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. విద్యార్థినుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఉపాధ్యాయుల బాధ్యత అని, బాలికలను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, 31 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రవల్లిక, ఆమె తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు బీసీ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్ రావు, శ్రీనివాస రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, గౌరి, నీలిమ పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం



**బనగానపల్లె, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కోసం నంద్యాల పట్టణానికి చెందిన నవోదయ కాంట్రాక్టర్ ఎం. రితేష్ రెడ్డి వారి ధర్మపత్ని సౌందర్య మరియు వారి కుటుంబ సభ్యులు రూ.1,00,000/ (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందించారు. దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందించిన సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ అసత్య ప్రచారం



**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్త :** వైసీపీ పాలనలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ విమర్శించారు. ఉద్యోగాల భర్తీకి అడ్డంకులు సృష్టించి నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. అయితే దీనిపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తూ యువతలో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు. యువతను తప్పుదోవ పట్టించే రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని విజయకుమార్ అన్నారు. డీఎస్సీపై అసత్య ప్రచారం కొనసాగిస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వెన్నెముక శస్త్రచికిత్సలో నూతన ప్రమాణాలు సృష్టిస్తున్న డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ



**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్త :** డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ వెన్నెముక శస్త్రచికిత్స రంగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిపుణుడు. 12 సంవత్సరాలకు పైగా అనుభవంతో వెన్నెముక వంకరలు మరియు క్లిష్టమైన వెన్నెముక సమస్యల చికిత్సలో విశేష సేవలందిస్తున్నారు. సింగపూర్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, కనిష్ట గాటు శస్త్రచికిత్స పద్ధతుల ద్వారా రోగులకు తక్కువ నొప్పి, తక్కువ మచ్చలు మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను కల్పిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో ఖచ్చితమైన చికిత్స అందించడం ఆయన ప్రత్యేకత. పార్శ్వగూని వైకల్యాల సవరణలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన డాక్టర్ మధుకిరణ్, యువ రోగుల వెన్నెముక సహజ కదలికలను కాపాడే ఆధునిక చికిత్సా విధానాలనువిజయవంతంగా అమలుచేస్తూ అనేకమంది రోగుల్లకు కొత్తఆశను అందిస్తున్నారు.

## ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు..

**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని ఓపీ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు మరియు నిర్వహణ విధానాలను పరిశీలించారు. రోగుల వివరాలు కేసు షీట్లలో పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. స్టాఫ్ నర్సులు తప్పనిసరిగా పేషెంట్ ఫీడ్‌బ్యాక్ ఫారమ్‌లను పూర్తి చేయాలని ఆదేశించిన ఆయన, వైద్య సేవల నాణ్యత పెంపులో ఈ రికార్డులు కీలకమని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ విభాగంలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన రంగుల కవర్లు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సూపరింటెండెంట్, వాటిని వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

## కూరాకుల వేణుగోపాల్‌కు పీహెచ్‌డీ పట్టా ప్రదానం



**బనగానపల్లె, జూన్ 1, ప్రభాతవార్త :** బనగానపల్లె మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన కూరాకుల వేణుగోపాల్ ఉన్నత విద్యలో మరో మైలురాయిని అధిరోహించారు. హైదరాబాదులోని ప్రతిష్ఠాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా ప్రదానం చేయబడింది. సాధారణ గ్రామీణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కృషి, పట్టుదలతో ఉన్నత విద్యలో విశిష్ట స్థాయిని చేరుకోవడం పలువురికి ఆదర్శంగా నిలిచిందని స్థానికులు పేర్కొంటున్నారు. వేణుగోపాల్ "ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఇన్ హైదరాబాద్ స్టేట్ (1911-1948)" అనే అంశంపై సమగ్ర పరిశోధన నిర్వహించి డాక్టరేట్‌ను సాధించారు. హైదరాబాద్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక మార్పులు, సామాజిక ప్రభావాలు తదితర అంశాలను విశ్లేషిస్తూ చేసిన ఈ పరిశోధనకు అకడమిక్ వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ శ్రీనివాసరావు వడ్లాణం పర్యవేక్షకులుగా వ్యవహరించారు. కూరాకుల వేణుగోపాల్ తన ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత విద్యను బనగానపల్లెలోని నెహ్రూ హైస్కూల్‌లో అభ్యసించారు. అనంతరం డోన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు. ఉన్నత విద్యపై ఆసక్తితో తదుపరి ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో), హైదరాబాద్ కేంద్రం ద్వారా పీజీ పూర్తి చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పరిశోధన కొనసాగించి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. వేణుగోపాల్ తల్లిదండ్రులు కూరాకుల వెంకటేశ్వర్లు, సతీమణి కూరాకుల రామలక్ష్మమ్మ. కుటుంబ సభ్యుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, స్నేహితుల మద్దతుతో తన విద్యా ప్రయాణం విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా లక్ష్యసాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. వేణుగోపాల్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు, విద్యావేత్తలు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సాధుకొట్టం గ్రామానికి ఈ ఘనత గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన విద్యా ప్రయాణంలో నిరంతరం ప్రోత్సహించి, సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు మరియు శ్రేయోభిలాషులందరికీ కూరాకుల వేణుగోపాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మా గ్రామం సమస్యలతో సతమవుతోంది.. పరిష్కారించండి..

**: ఆందోళన చేపట్టిన సజ్జలగుడ్డం గ్రామస్తులు..**



**సజ్జలగుడ్డం (కోసిగి) , జూన్ 1, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో నెలకున్న గ్రామ సమస్యలపై గ్రామ యువత గళం విప్పింది.. సజ్జలగుడ్డం గ్రామంసమస్యలతో సతమతమవుతోంది.. పరిష్కారించండి అంటూ ఆందోళన చేపటా ్టరు..సోమవారం గ్రామంలోని యువత అధికారులకుతమ సమస్యలను తెలిజే సేందుకు ఆందోళన చేపట్టారు..తమ గ్రామంలో మౌళిక వసతులు, ప్రజా సమస్యలు అత్యంత దయనీయంగాఉన్నాయని, గ్రామంలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందన్నారు.. ఎక్కడి కాలువలు అక్కడే బ్లాక్ అయిపోయి విపరీతంగా దుర్వాసన వెదజల్లుతుండడంతో ఇళ్ల ముందు నిలుచోలేక పోతున్నామన్నారు.. ముఖ్యంగా గ్రామంలో నీటి కొరత అతి దారుణంగా ఉందని తాగడానికి గుక్కెడు నీరు కరువైంవని నీటి కోసం పొలాల్లోని బావులకు వెళ్లాల్సి వస్తోందన్నారు..ఇక నీరు వచ్చే సమయంలో ప్రతిఇంటికి మోటర్లు ఉండడంతో పబ్లిక్ కొళాయిలకు అసలు నీరు రావడం లేదన్నారు.. గ్రామంలో ఉండే రక్షిత మంచినీటి పథకంట్యాంకు శిథిలావస్తుకు చేరుకుందని, ఏదో సమయంలో అది కూలిపోయే ప్రమాదం ఉందన్నారు.. ఈ సమస్యలపై పలుమార్లు ప్రజాదర్బార్‌లో ఫిర్యాదులు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు.. ఇక గ్రామంలో ఉండే సచివాలయంలో ఉండే సిబ్బంది సరిగావిధులకు రాకపోవడంతో తమ సమస్యలను చెప్పుకునే అవకాశమే లేదనా ్నరు.. తమ గోడు ఎవరికి విని పించేకోవాలో తెలియని దీన స్థితిలో ఉన్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



## అవ్వాతాతలకు అండగా టీడీపీ ప్రభుత్వం...

**– టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్**



**హొళగుంద, జూన్ 01, ప్రభాతవార్త;** అవ్వాతాతలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలకేంద్రమైన హొళగుందలోని బుడగ జంగాల కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు యారిస్వామి, అంజి, బుడగ జంగాల రామంజి, బగోడి రాము, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, ఎం.హుసేన్, యువ నాయకులు పంచగుండిగ వెంటకేష్, మల్లయ్య, బుడగ జంగాల రామయ్య, బాడేసాబ్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**– చిన్నహ్యాట శేషగిరి ఆధ్వర్యంలో... :** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఐటీసీఎల్ డీలర్, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. సచివాలయ సిబ్బంది, టీడీపీ పార్టీ నాయకులు కురువ మల్లి, ఐటీడీపీ హనుమంతు, వైకుంఠం యూత్ ల్యాబ్ గిరి, బాగోడి రాముడు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం వండాలి



**హాలహర్వి, జూన్ 01, ప్రభాతవార్త,** ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వండాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 12న పాఠశాలలు పున: ప్రారంభమవుతాయన్నారు. కావునా మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు నిబంధనలు ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆదేశించారు. భోజనం కలుషితంగాకుండా వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రామకృష్ణరెడ్డి, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**హాలహర్వి, జూన్ 01, ప్రభాతవార్త;** గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్మీ కంపోస్టు కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి చెత్త నుంచి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచిరచారు. చెత్త నుంచి సంపదను సృష్టించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరించి సేంద్రియ ఎరువులను తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, విష్ణు, నిరంజన్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో 85.98శాతం ఫించన్ పంపిణీ



**పగిడ్యాల, జూన్ 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో 85.98 శాతం ఫించన్ పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. సోమవారం స్వర్ణ గ్రామ (సచివాలయాల) పరిధిలో ఫించన్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పరిశీలించారు. ఉదయం 7గంటల నుండి పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, స్వర్ణగ్రామ సిబ్బంది, ఫించన్ పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు.పగిడ్యాల మండలం నెహ్రూనగర్ స్వర్ణగ్రామ -1, స్వర్ణగ్రామ (సచివాలయం) -2, పాత ముచ్చుమర్రి స్వర్ణగ్రామ, కొత్త ముచ్చుమర్రి స్వర్ణగ్రామ, పగిడ్యాల స్వర్ణగ్రామ -1, స్వర్ణ గ్రామ -2, స్వర్ణ గ్రామ -3, ప్రాతకోట స్వర్ణ గ్రామ -1, స్వర్ణ గ్రామ 2, స్వర్ణ గ్రామ 3, (సచివాలయ) పరిధిలోని 4729 మంది వృద్దులు, వితంతువులు, వికలాంగులు, గీతకార్మికులు ఫించన్ దారులుండగా 4066 మందికి పంపిణీ చేయడంజరిగిందనీ, మండలంలో 85.98 శాతం పంపిణీ చేశామనీ, మిగతా ఫించన్‌దారులు అందుబాట్లో లేనందున పంపిణీ మిగిలివుందనీ 100శాతం పంపిణీ చేస్తామనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు.

## సి.ఎం.చంద్రబాబు సేవలే రాష్టానికి శ్రీరామరక్ష



**తుగ్గలి,జూన్ 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సేవలే రాష్టానికి శ్రీరామరక్ష అని టిడిపి రాష్ట్ర నాయకుడు గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి, జడ్పీటిసి సభ్యురాలు వరలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, బీసి సెల్ మండల అధ్యక్షుడు సత్యప్రకాష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి, గిరిగేట్ల, రాంపలి ఓల గ్రామాలలో వారు అర్హులైన వృద్దులకు, వితంతువులకు , వికలాంగులకు ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సమాజంలో వెనుకబడిన పేద వర్గాలకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందవాలన్నదే పార్టీ ఆశయమని వారు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడు లేని విదంగా పేదలకు మేలు జరిగేలా వినూత్న పథకాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిడిపిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలా మల్లికార్జున, బూత్ ఇంచార్జ్ ఏకాంబరం, బోలా రంగస్వామి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరిహద్దు వీరుడికి స్వగ్రామ హారతి



**తుగ్గలి,జూన్ 1,ప్రభాతవార్త:** దేశ రక్షణలో 17 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థావాన్ని ముగించుకుని పదవి విరమణ తరువాత పుట్టిన గడ్డకు చేరిన ఆర్మీ జవాన్ ఎంబాయ్ రమేష్‌బాబు కు మండల పరిదిలోని అమీనాబాద్ గ్రామం పండుగ వాతావరణంలో అపూర్వ స్వాగతం పలికింది. కుటుంబ సభ్యులు 2002-03 పదవ తరగతి మిత్రులు, గ్రామస్తులు కలిసి రిటైర్డ్ జవాన్ రమేష్‌బాబును గ్రామ సరిహద్దుల నుండి బాణాసంచా , డప్పు వాయిద్యాలతో ఆహ్వానించారు. మహిళలు హారతులు పట్టగా చిన్నారులుజాతీయ జెండాలు ఊపుతు ఊరేగింపులో పాల్గొన్నారు. 2009లో భారత సైన్యంలో చేరిన రమేష్‌బాబు పంజాబ్, చండీగడ్, ఉత్తర ప్రదేశ్, ప్రధానంగా జమ్ముకాశ్మీర్ వంటి కఠినమైన సరిహద్దు ప్రాంతాలలో దేశ భద్రత కోసం సేవలందించారు. ఎన్నో ఏళ్లుగా విధుల్లో ఉంటూ కుటుంబానికి దూరంగా గడిపిన రిటైర్డ్ జవాన్ రమేష్‌బాబుఇప్పుడు శాశ్వతంగా ఊరులోనే స్థిరపడనుండడంతో భార్య భవాని, కుమార్తెలు, సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. ఒక సాధారణ కుటుంబం నుంచి ఎదిగి క్రమశిక్షణతో దేశానికి సేవ చేసిన రమేష్‌బాబు నేటి యువతికి స్ఫూర్తి అని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎంబాయి భూలక్ష్మి, వైసిపి నాయకుడు ఎంబాయ్ రామాంజనేయులు. తెలంగాణ ఏపి ఎస్పీ కానిస్టేబుల్ తిరుమలేష్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## షాధిఖానా ప్రారంభించి పేదలకు అందుబాటులోకి తేవాలి



**నందికొట్కూరు,జూన్ 1,ప్రభాతవార్త:** పట్టణంలో నూనతంగా నిర్మించిన షాధిఖానాను వెంటనే ప్రాంభించి పేదలకు అందుబాటులోకి తేవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకునేందుకు సిపిఐ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఎనిమిదవ రోజు కొనసాగింది. సోమవారం ఆత్మకూరు రోడ్డులో ముస్లీంల కోసం నిర్మించిన షాధిఖానాను సిపిఐ నాయకులు జిల్లా కార్యదర్శి వి.రఘురామమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు సందర్శించారు.వారు మాట్లాడుతు నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రారంభానికి నోచుకోవడంలేదని వెంటనే ప్రారంభించి పేదలకు అందుబాటులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు శేషన్న, నవీన్, ఏఐటియుసీ నాయకులు అహమ్మద్, ఫిరోజ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులను, విత్తనాలు విక్రయిస్తే చర్యలు



**దేవనకొండ, జూన్ 01, ప్రభాతవార ;** డీలర్లు ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏఓ ఉషారాణి హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రమైన దేవనకొండతో పాటు ఆయా గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలను విక్రయించే డీలర్లు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. స్టాకు బోర్డులో నిల్వలు, ధరలను పొందు పరచాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేని బయో మందులు అమ్మరాదన్నారు

## డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కారణ స్థలంను పరిశీలించిన సిఐ,ఎస్ఐలు..

**: హాజరు కానున్న రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్..**




**కోసిగి, జూన్ 1, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఈ నెల 4వ తేదిన కోసిగిలో ప్రతిష్టాపన జరుగుతున్న నేపథ్యంలో సోమవారం సిఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డిలు స్థలంను పరిశీలించారు..ఈ విగ్రహ ఆవిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ ప్రత్యేకంగా హాజరు కానున్న సందర్భంగా పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిఐ మంజునాథ్ తెలిపారు. అలాగే అంబేద్కర్ విగ్రహ ప్రారంభ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.. కోసిగి దళితుల చరిత్రలోనే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కారణ అనేది అట్టహాసంగా ప్రారంభించేలా నిర్మాణ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.. ఇందుకు సంబందించి ఈ నెల 4న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసారు..ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోకుండ ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని కాంస్యంతో సిద్ధం చేయడం విశేషం.. మండలంలోని దళితులే కాక జిల్లాస్థాయిలోని దళిత నేతలు, ప్రముఖ్యులు, దళిత రాజకీయ నాయకులు, ఆయా ఉద్యోగ సంఘాలదళిత నేతలు హాజరవుతున్నారని కమిటీ సభ్యులు తెలిపారు..

## జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతుల డిమాండ్

**– కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన రైతు సంఘం నాయకులు**



**నంద్యాల హాస్పటల్,జూన్ 1,ప్రభాతవార్త:** జిల్లాలో మిగిలిపోయిన జొన్నలు వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పి.జె.ఆర్.ఎస్.హాల్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, రామచంద్రుడు మాట్లాడుతు జిల్లాలోని ఒక్క పెసరవాయి గ్రామంలోనే వేల కింటాళ్ళ జొన్నలు మిగిలి పోయాయని,మార్కెట్‌లో కనీస మద్దతు ధర లేకుండా వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని, గతంలో రూ.3200లు కొనుగోలు చేసే మధ్య దళారీలు నేడు కేవలం రూ.2700లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతుల భాధలు వర్ణనాతీతమని, వెంటనే న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రైతుల వద్ద మిగిలిన మొత్తం జొన్నలను కొనుగోలు చేయాలని వారు కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి రైతులకు తప్పని సరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ.సురేష్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## డిఎస్సీ-2026 అక్రమాలపై వైయస్సార్సీపి యువత పోరు




**నంద్యాల మున్సిపాల్టి,జూన్ 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ-2026 నియామక ప్రక్రియలో లోపాలు జరిగాయని దాని వల్ల అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ వై.యస్.ఆర్.సి.పి.యువజన విభాగం సోమవారం నంద్యాల కలెక్టరేట్ వద్ద యువత పోరు నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సంధర్భంగా జిల్లా నుండి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత తరలివచ్చారు. వైసిపి శ్రేణులు ప్లకార్డులు పట్టుకొని శాంతియుతంగా ర్యాలీ చేస్తూ డిఎస్సీలో న్యాయం చేయాలి, నిరుద్యోగులకు అండగా నిలవాలి అంటు నినాదాలు చేశారు. యువజన నాయకులు డిఎస్సీ-2026లో ప్రశ్నపత్రాల మూల్యాంకనం, రిజర్వేషన్ రోస్టర్ అమలులో కొన్ని సాంకేతిక లోపాలు అవకతవకలు ఉన్నాయని అభ్యర్థుల నుండి ఫిర్యాదులు అందాయని కావున కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, నిరుద్యోగ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాంక్ష కళాశాల నుంచి ఆణిముత్యాలు

**– జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 లో విద్యారు ఒథల ప్రతిభ**

**నంద్యాల టౌన్, జూన్ 1,ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష అయిన జెఈఈ అడ్వాన్స్‌డ్ -2026 ఫలితాల్లో నంద్యాలకు చెందిన ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి సంస్థకు మరోసారి గర్వకారణంగా నిలిచారు. కఠినమైనా పోటీ మధ్య విద్యార్థులు సాధించిన ఆల్ ఇండియా ర్యాంకులు (ఎఐఆర్)కాలేజి విద్యా ప్రమాణాలను చాటి చెప్పాయి. కాలేజి విద్యార్థి పి.కార్తీక్ ఆల్ ఇండియా స్థాయిలో 70వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. డి.కవితా లీలా రాజేశ్వరి 2795,కె. సాత్విక్ 4113, డి.సాహిత్ అంజన్‌బాషా 10803 ర్యాంకులు సాధించి కాలేజికి మంచి పేరు తెచ్చారు.ఫలితాల్లో 100లోప ఇద్దరు, 3000లోపు ముగ్గురు, 5000లోపు నలుగురు ర్యాంకులు సాధించారు. తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచి ర్యాంకులు సాధించారని కళాశాల చైర్మన్ కొండారెడ్డి, విద్యార్తిని. విద్యార్థులను అభినంధించారు.

## లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ గవర్నర్‌గా డాక్టర్.రవికృష్ణ ఘన విజయం




**నంద్యాల మున్సిపాల్టి,జూన్ 1,ప్రభాతవార్త:** లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ గవర్నర్‌గా డాక్టర్. రవికృష్ణ ఘన విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం తాడిపత్రిలో జరిగిన ఏడు రెవెన్యూ జిల్లాలతో కూడిన డిస్ట్రిక్ 316 జె 8వ కన్వెన్షన్‌లో డాక్టర్.రవికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఓట్లు వేసిన 149 మంది ప్రతినిధులు డా.రవి కృష్ణ కు అనుకూలంగా ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ప్రసాద్, సీనియర్ లయన్స్ సభ్యులు డాక్టర్.సహదేవుడు, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు పాటు డాక్టర్.రవికృష్ణ ఈ పదవిలో ఉంటారని వారు తెలిపారు. డాక్టర్.రవికృష్ణ మాట్లాడుతు ఏడు జిల్లాల పరిధిలో ఉన్న క్లబ్‌లు ద్వారా లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృత చేస్తామని ఆయన తెలిపారు.

## గ్రామాల పరిశుభ్రతే లక్ష్యం



**దేవనకొండ, జూన్ 01, ప్రభాతవార్త;** గ్రామాల పరిశుభ్రతే లక్ష్యమని ఎంపీడీఓ జ్యోతి పేర్కొన్నారు. మంలంలోని గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణకు ఉపయోగించే చెత్త సేకరణ బండ్లను సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లల్లోని చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా చెత్త బండ్లలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కు అందజేత



**మంత్రాలయం, జూన్ 01, ప్రభాతవార్త;** మాజీ కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మాధవరం గ్రామంలో లబ్ధిదారులు షబానా అంజుమ్‌కు రూ.20,441 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణమోహన్‌రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి చెక్కును అందించారు. వారు మాట్లాడుతూ బాధితా కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



**మంత్రాలయం, జూన్ 01, ప్రభాతవార్త;** మంత్రాలయం తుంగభద్ర నదిలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మల్లికార్జున సోమవారం విలేకరులకు తెలెఇపారు. మృతిచెందిన మహిళ మృతదేహం గంగమ్మ గుడి వద్ద గుర్తించినట్లు తెలిపారు. మృతిచెందిన మహిళ వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉండొచ్చని, గుర్తు తెలియని మహిళగా కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## ఉచిత గుండె వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి



**కొత్తపల్లి, జూన్ 1, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండల పరధిలోని ఎదురుపాడు గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ కర్నూలు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించే ఉచిత గుండె వైద్యశిబిరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండె వైద్యనిపుణులు డా. అరుణ కురుకుంద తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ గుండె జబ్బులను ముందే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. కార్పొరేట్ స్థాయిలో లభించే ఖరీదైన వైద్యపరీక్షలను, నిపుణులైన కార్డియాలజిస్టుల సలహాలు ఇలాంటి శిబిరాల్లో ఉచితంగా బీపీ, షుగర్, కొలెస్ట్రాల్‌స్థాయిల నిర్ధారణ, ఈసీజీ మరియు అవసరాన్ని బట్టి 2డి ఎకో పరీక్షలు ఉచిత కన్సల్టేషన్ అందుతాయని ఆమె తెలిపారు.ఈఅవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాలలో ఎస్ఆర్ విద్యార్థుల అద్భుత ఫలితాలు



**కర్నూలు విద్య, జూన్ 1, ప్రభాతవార్తః** సోమవారం విడుదల చేసిన జేఈఈ అడ్వా న్స్-2026 చేసిన ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జీ టి రఘువీర్ తెలిపారు. వివిధ కేటగిరిలలో జాతీయస్థాయిలో ఇప్పటి వరకు చూసిన ఫలితాలలో అల్ ఇండియా ర్యాంక్ 2593 నిహాల్ ప్రథమస్థాయి, 5804 ర్యాంక్‌తో ఎస్‌పి హరికృష్ణ, 10861 ర్యాంక్‌తో బి మణితేజ, వివిధ క్యాటగిరి లలో 10 మంది విజయానికి కృషిచేసిన ఎజీఎంకు ప్రాన్సిపాల్స్‌కు మరియు లెక్చరర్‌లకు బోధనేతర సిబ్బందిని టీ రఘువీర్ అభినందించారు. సాధారణ గ్రామీణస్థాయిలో టాప్ ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు విద్యాసంస్థకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థులను వరదారెడ్డికి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డికి, డీన్ కిరన్‌కుమార్‌కు జోనల్ ఇంచార్జీ రఘువీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముగతి గ్రామంలో రైతులకు దారి నిర్బంధం..

**– తహశీల్దార్‌కు వినతి**



**నందవరం, జూన్ 1, ప్రభాతవార్తః** ముగతి గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లె సాంప్రదాయ రహదారిని వేరోక రైతులు అడ్డుకుంటున్నారని నందవరం తహశీల్దార్ కార్యాలయం నందు దారిని పునరుద్ధరించాలని తహశీల్దార అబ్దుల్ వాహబ్‌కు వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత ్సరాలుగా ముగతి గ్రామ రైతులకు తమ వ్యవసాయభూములకు వెళ్లెందుకు సర్వే నం.316/11లోని రహదారిని వినియోగిస్తున్నారు. ఇదే తమ పొలాలకు వున్న ఏకైక మార్గమని రైతులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం అదే సర్వే నం.లో సాగుచేస్తున్న గొల్ల రామాంజనేయులు, గొల్ల సోమనాథ్ అనే వ్యక్తులు ఆ దారిని మూసివేసి రైతులను అడ్డుకుంటున్నారని ఆరోపణ. దీంతో వ్యవసాయ పనులు నిలిచిపోయి జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. మేం పూర్తిగా వ్యవసాయంపైనే అధారపడి బ్రతుకుతున్నాం. దాని లేకపోవడంతో పొలం పనులకు వెళ్లలేకపోతున్నాం. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా శాశ్వత పరిష్కారం లభించలేదని ముగతి గ్రామ రైతులు తెలిపారు.

## శివాలయ అక్రమాలపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

**అవుకు రూరల్, జూన్ 1, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో జరిగే అవినీతిపై సోమవారం అవుకు ప్రజలు నంద్యాల కేంద్రంలోని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. 5ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశామని అధికారులు స్పందించకపోవడంతో మళ్లీ గ్రామ ప్రజలందరు కలిసి ఆలయంలో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దేవాలయానికి రెండు నుండి మూడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నట్లు గతంలో అధికారులు తెలిపారు. అయితే గత 30 సంవత ్సరాల నుండి వచ్చిన ఆదాయాన్ని ఆలయ అకౌంట్‌లో వేయాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా ఆలయంలో జరిగే పెళ్లిళ్లకు కార్తీకమాసంలో వసూలు చేసే చందాలకు ఎలాంటి రసీదులు లేకపోవడంతో వాటి లెక్కలను ఆలయ ఆదాయంలో చూపడం లేదని వాటిని ఆలయ ఆదాయ లెక్కలలో చూపాలని వారు సంబంధిత అధికారులను కోరారు.

## విద్యుత్ తీగలు యమపాషాలు

**– ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకొని అధికారులు**



**అవుకు రూరల్, జూన్ 1, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని గుర్రాలపేట వీధిలో విద్యుత్ తీగలు ప్రమాదస్థాయిలో ఉన్నాయి. గుర్రాల పేట వీధిలో నివ సిస్తున్న గురువయ్య భవనాలపై నుంచి తక్కవ ఎత్తులో తీగలు వేలాడుతూ ఉండటం వాటి వల్ల ప్రమాదం పొంచి ఉందని అక్కడి ప్రజలు తెలియజేశారు. రాబోయేది వర్షాకాలం కావడం వల్ల ఎప్పుడు ఏ సమస్య వస్తుందో అని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తీగల వల్ల అక్కడ నివసిస్తున ్న ప్రజలకు ప్రాణాపాయం పొంచి ఉందని ప్రజలు తెలియజేస్తున్నాఉ. ఇదేవిషయంపై సంబంధిత అధికారులకు దాదాపు 2 సంవత ్సరాల నుండి తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్కడ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణిలో టీడీపీ నాయకులు



**కొలిమిగుండ్ల, జూన్ 1, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర ్భంగా టీడీపీ మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అదేశాల మేరకు కోటపాడు గ్రామంలో పేదల సేవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ల పంపిణిలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెంకటమోహన్, వృద్దులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 60 ఏళ్ళ తరువాత పెద్దమ్మ దేవర..

**: ముస్తాబైన తమడపల్లి**



**మహానంది, జూన్ 1, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని తమడపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సిద్ధమయ్యారు. దాదాపు 64 సంవత ్సరాల తరువాత పెద్దమ్మ తల్లి దేవరను గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికే గ్రామం విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. రెండవ రోజు దున్నపోతును పూజించి ముస్తాబు చేసి గ్రామంలో ఊరేగింపు చేస్తారు. అదేరోజు అమ్మవారి ప్రతిష్ట జరుగుతుంది. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, మూడవ తేదిన మధ్యాహ్నం విందు భోజనాలు, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్య క్రమాలుంటాయని పేర్కొన్నారు.

04 page 2_04 page 2.qxd 01-06-2026 PM 10:56 Page 1



## మెగా డీఎస్సీ పార దర్శకంగా భర్తీ జరిగింది : పాణ్యం ఎమ్మెల్యే

**కర్నూలు అర్బన్ జూన్ 1 ప్రభాతవార్త :**
నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసమైన ఘటన వెనుక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కుట్ర దాగి ఉందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఆరోపించారు. ఈ ఘటనపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నంద్యాలలోని వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్య అనే వ్యక్తేనని, దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా నమోదయ్యాయని ఆమె తెలిపారు. ఆ వ్యక్తి భార్య కూడా తాము వైసీపీకి చెందినవారమేనని స్వయంగా అంగీకరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందిస్తున్న పాలనకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని గౌరు చరితా రెడ్డి విమర్శించారు. సొంతంగా విగ్రహాలను ధ్వంసం చేయించి, ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై మోపుతూ ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం



చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య కేసు, కోడికత్తి ఘటన, గులకరాయి ఘటనల మాదిరిగానే ఇప్పుడు విగ్రహాల ధ్వంసాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టిస్తోందని ఆరోపించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. ఈ నియామకాలపై వైసీపీ కోర్టుల్లో కేసులు వేసినా ప్రభుత్వం విజయం సాధించిందని గుర్తు చేశారు. ప్రజలు అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి ఘటనలను సృష్టించడం సరైన పద్ధతి కాదని గౌరు చరితా రెడ్డి హితవు పలికారు. తగిన సమయంలో ప్రజలే సరైన తీర్పు ఇస్తారని ఆమె పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీలో.. ప్రపంచ రికార్డు మాదే..

**: రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్..**

**నంద్యాల, జూన్ 1. ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల టౌన్ 21 వ వార్డు ఇందిరానగర్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీదేవి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పింఛన్లు చేరుతున్నాయన్నారు . భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి రూ. 4,000, 6,000, 10,000, 15,000 రూపాయలు



పింఛన్ అందిస్తూ, వృద్ధులు, పేద ప్రజల ఆరోగ్యం, మందుల అవసరాలకు ఈ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని . అందుకే ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో తాము స్వయంగా భాగస్వామ్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు. రైల్వే లైన్ పక్కన ఉన్న పేద ప్రజల భద్రత, నివాస అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడామని, అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్ళు లేదా ప్రత్యామ్నాయ నివాస స్థలాలు (పట్టాలు) ఎక్కడ కేటాయించవచ్చో పరిశీలించి తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నంద్యాలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి ఒక శాశ్వతమైన ఇల్లు ఉండాలనేదే తమ ప్రభుత్వ నిబద్ధత అని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వాకా శివశంకర్ యాదవ్, 21వ వార్డ్ టీడీపీ నాయకులు జయప్రకాష్ , తిమ్మయ్య, వెంకటసుబ్బయ్య, పుష్పరాజ్, కే సుబ్బయ్య ,ఈ సుధాకర్ ,జి వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, జి మధు మోహన్ రెడ్డి , రాము రాయల్ , భూపాల్ , సాల్మన్, దీపక్ , చెన్నమ్మ , శ్రావణి, నిరంజన్, జేయుసేనయ్య, రామస్వామి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, గఫూర్ మరియు మున్సిపల్, రెవెన్యూ అధికారులు, పార్టీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీద ..



**పత్తికొండ జూన్ 1 ప్రభావవార్త :**
పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్ పత్తికొండ పట్టణంలోని తేరుబజార్ పెద్ద ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో సోమవారం ఉదయం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ. శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ఆనందంగా జీవించాలన్నదే సి.ఎం.లక్ష్యం

**-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరు, జూన్ 1, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆనందంగా జీవించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆదిశగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు ఇస్తున్నామని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం పట్టణంలోని 8వ వార్డులో ఎన్టీఆర్ సామాజిక పించన్లను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతు ప్రభుత్వం పార్టీల కతీతంగా అర్హులైన వారందరికి పథకాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వం నిర్వాహాకం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, సి.ఎం.చంద్రబాబు రెండు సంవత్సరాలుగా నిరతంరం కష్టపడుతు ఒక వైపు అభివృద్ది మరో వైపు సంక్షేమ పథకాలు ఇస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెరచాటు కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా ప్రజల వద్దకే పోయి పించన్లను స్వయంగా అందిస్తున్నారని, ఆయన సారధ్యంలో మేము పాలుపంచుకోవడం గర్వంగా ఉందన్నారు. వైసిపి నాయకులు అస్యపు ప్రచారాలు చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, వైసిపి అధినేత జగన్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఎమ్మెల్యే తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గాన్ని అభివృద్ది బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని దీనికి ప్రజలు సహాకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, జమీల్, జాకీర్ హుస్సేన్, దేశెట్టి శ్రీనువాసులు, ఆచారి, డాక్టర్.వనజ, సాదీ చాంద్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతటా పింఛన్ల పండగ..

**- టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, జూన్ 01, ప్రభాతవార్త;**
సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రమంతటా పింఛన్ల పండగ వాతావరణం ఉంటుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని చిలకలడోన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అవ్వ, తాతలు, దివ్యాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లను ఇన్‌చార్జి అందించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరసన్న కొద్ది రోజుల క్రితం హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలియడంతో ఇంటికెళ్లి టీడీపీ ఇన్‌చార్జి పరామర్శించారు. ఆరోగ్య విషయలను అడిగి తెలుసుకున్నారు. ఈ కారర్రకమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కర్నూలు ఎంపి నాగరాజు జన్మదిన వేడుకలు.

**కర్నూలు సీటీ, జూన్ 1, ప్రభాతవార్త :**
కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారి కార్యాలయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కే రంగస్వామి ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ బిల్డర్ వెంకటేశ్వర్లు కోశాధికారి కె సి నాగన్న పట్టణ అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు పుల్లన్న తిరుపాల్, 42,25 వార్డుల క్లస్టర్ ఇంచార్జి ఎస్.వలి గారు, జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీ నాగరాజు గారి జన్మదిన వేడుకల్లో ఎంపీ నాగరాజు గారు పాల్గొని కేకులను కట్ చేశారు...ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు,





అభిమానులు ఎంపీ గారికి పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలియజేయగా, వారికి ఎంపీ గారు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ గారు, వెంకటరాముడు గారు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ గారు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి గారు, 42,25 మున్సిపల్ వార్డుల క్లస్టర్ ఇంచార్జి ఎస్.వలి గారు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ కుట్ర రాజకీయం బట్టబయలైంది: ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్,జూన్ 1, ప్రభాతవార్త:**
నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం ఘటనతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత రాజకీయం మరోసారి బట్టబయలైందని ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఆయన ఈ మేరకు స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రాకముందే, రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీపై ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం వైసీపీ నేతలు చేశారని ఆయన ఆరోపించారు. సీసీటీవీ ఫుటేజీలు, పోలీసుల ప్రాథమిక విచారణలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి వైసీపీ కార్యకర్తేనని తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ కూటమి ప్రభుత్వం, టీడీపీపై బురదజల్లేందుకు వైసీపీ నేతలు తప్పుడు ప్రచారానికి



పాల్పడ్డారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ సానుభూతి పొందేందుకు వైసీపీ చౌకబారు రాజకీయాలకు తెరలేపిందని జయనాగేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ప్రజల ముందు పదేపదే బట్టబయలవుతున్నప్పటికీ వైసీపీ ఇంకా అసత్య ప్రచారాలు, కుట్ర రాజకీయాలను వీడకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ చేపడుతున్న రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నారని, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలను ఇకపై ఎవరూ నమ్మరని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు దూరంగా ఉండి ప్రశాంతతను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర రాజకీయాలకు కాలం చెల్లింది అని ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో.. దుర్మార్గ పాలన..!

- హామీలు నెరవేర్చని టీడీపీ
- ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి
- వైసీపీ పార్టీని బలోపేతం చేసుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటాలి

**దేవనకొండ, జూన్ 01, ప్రభాతవార్త;**
ఇచ్చిన హామీలను టీడీపీ పార్టీ మరచి రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. సోమవారం మండలకేంద్రమైన దేవనకొండలోని మూగితాత దర్గా కమ్యూనిటీ భవనంలో నియోజకవర్గ పరిశీలకులు రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో వైసీపీ బూత్ లెవెల్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఏలు ఓటర్ జాబితా పరిశీలన, పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కీలక బాధ్యతలు ఉంటాయన్నారు. నాయకులు గ్రామాల్లో వైసీపీ పార్టీని బలోపేతం చేసుకోవాలని, స్థానిక ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటాలని, సర్పంచులు, ఎంపీటీసీలు ఏకగ్రీవం గాకుండా పోటీ చేయాలని, అందుకు తాను అభ్యర్థులకు అండగా ఉంటానన్నారు. టీడీపీ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు. నిరుద్యోగభృతి, ఆడబిడ్డ నిధి, 50 సంవత్సరాలకే పింఛన్ వంటి హామీలను నెరవేర్చడంలో టీడీపీ విఫలమైందన్నారు. ఈనెల 12వ తేదీన ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్, జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ నాయకులు లుముంబా, హంపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎర్రగోటి అంజి, ఆలూరు అసెంబ్లీ బూత్ కన్వీనర్ సుధాకర్‌నాయుడు, కబీర్, నీలి రాజశేఖర్, యూసుఫ్‌బాషా, ఎల్.కె.శ్రీనివాసులు, ఆనంద్, మాజీ సర్పంచులు తెర్నెకల్ అరుణ్‌కుమార్, గుమ్మరాళ్ల నరసింహస్వామి, నెల్లిబండ శ్రీరాములు, పల్లెదొడ్డి చంద్రన్న, బంటుపల్లి సూర్యప్రకాష్, తెర్నెకల్ ఎంపీటీసీ సభ్యుడు నామాల శ్రీనివాసులు, వివిధ గ్రామాల వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల.. సమాచారమిద్దాం

**-పారిశుధ్య కార్మికులకు కమిషనర్ చల్లా సూచన**

**కర్నూలు మున్సిపల్, జూన్ 1, ప్రభాతవార్తః**
మాదవద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడేందుకు ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా వ్యవహారించి ఈగల్ (ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)కు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు ప్రజల మధ్య విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరా లేదా రవాణా



జరుగుతున్నట్టు గమనిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నం.1972కు సమాచారం అందించాలని సూచించారు. సోమవారం 5వ డివిజన్ శానిటేషన్ కార్యాలయం వద్ద ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజాన్ని ఈ ముప్పు నుంచి కాపాడుకునేందుకు ప్రతిపౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అనంతరం ఈగల్ బృందం సభ్యులు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం, అనుమానస్పద కార్యకలాపాలను ఎలా గుర్తించాలి, సమాచారం ఎలా అందించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఈగల్ ఎస్ఐ సుజన్, టీమ్ సభ్యులు ఎలిసా, మాసుంవలి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అవ్వ తాతల మోములో చిరునవ్వు కోసమే ఎన్టీఆర్ భరోసా



**కోయిలకుంట్ల జూన్ 1 ప్రభాతవార్త :**
బనగానపల్లె నియోజకవర్గం, సంజామల మండలం ముదిగేడు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు... ఉదయం గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛన్లను అందజేశారు... పింఛన్ల పంపిణీ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు... ముదిగేడు గ్రామంలో మొత్తం రూ.30 లక్షల విలువైన అభివృద్ధి పనులను మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారు ప్రారంభించారు... రూ.10 లక్షల వ్యయంతో బస్టాండ్ నుంచి గ్రామంలోని ఇతర వీధుల వరకు చేపట్టిన అంతర్గత సీసీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించారు... అలాగే రూ.20 లక్షలతో ఆర్ బి రహదారి నుంచి నిర్మించిన డ్రైనేజీతో కూడిన సీసీ రహదారిని ప్రారంభించారు... ఈ సందర్భంగా ముదిగేడు గ్రామానికి విచ్చేసిన మంత్రిబీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## వేన్నుపోటుకు కేరాఫ్.. ఎస్వీ కుటుంబం

**: రాజకీయ బిక్ష పెట్టిన బాబు కు వెన్నుపోటు పొడవలేదా ..!**
**: వైకాపా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం ..!**




**ఆదోని, జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి ;**
మీ నాన్నకు ,నీకు రాజకీయ బిక్ష పెట్టి మీ నాన్నకు మంత్రి పదవి ,నీకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు , వైకాపా లో చేరి తెదేపా అదినాయకుడు చంద్రబాబు కి వేన్నుపోటు పొడిచిన మీరు ,మా అధినాయకుడు మాట్లాడుతావా అంటూ వైకాపా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం. ఈ మేరకు స్థానిక తన స్వగృహం ఉమ్మి ప్యాలెస్ లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు వారు మాట్లాడుతూ , రాష్ట్ర వ్యాప్తంగా మహానేత నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు కార్యక్రమం డిజిటల్ లో సైతం సక్సెస్ అయినందుకు వైకాపా నాయకులు అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. అందుకే మా అధినాయకుడుపై వైకాపా జిల్లా అధ్యక్షులు వెన్నుపోటు అనే అభాండాలు వేస్తున్నారన్నారు . ముందుగా మాట్లాడేటప్పుడు మన మూలాలు ఏంటో ,ఎక్కడి నుండి వచ్చామో ,రాజకీయ బిక్ష పెట్టిందెవరో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు .తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చరిత్ర జిల్లాలో ఎస్వీ కుటుంబానికే దక్కుతుందన్నారు .ఇకనైనా బుద్ధి మార్చుకుని రాజకీయ విమర్శలు హుందాగా చేయాలన్నారు ,లేకపోతే భవిష్యత్తులో రాజకీయ సన్యాసాలు తీసుకునే రోజులు కూడా రావొచ్చన్నారు .ఈ సమావేశంలో తెదేపా మైనారిటీ నాయకులు పాల్గొన్నారు .

## సోషల్ మీడియా అధ్యక్షుడిగా కలుగొట్ల కురువ శివన్న నియామకం

**: జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన శివన్న**

**ఎమ్మిగనూరు టౌన్,జూన్ 1,ప్రభాతవార్త:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన కురువ శివన్న నియమితుల య్యారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడి



యా వేదికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ఆయనకు పార్టీ అధిష్ఠానం అప్పగించింది. ఈ సందర్భంగా కలుగొట్ల కురువ శివన్న మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మండల, గ్రామ స్థాయిలలో సోషల్ మీడియాను బలోపేతం చేసి, పార్టీ విధానాలు, ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి అందిస్తానని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, నాయకులు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ అభినందనలు తెలియజేశారు. సోషల్ మీడియా రంగంలో ఆయన అనుభవం, కృషి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.